GITAM
(DEEMED TO BE UNIVERSITY)
(Estd. u/s 3 of the UGC Act, 1956)
VISAKHAPATNAM * HYDERABAD * BENGALURU
NAAC accredited with A+ Grade

**గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం**

**విశాఖపట్నం**

# కురుపాం మార్కెట్ వద్ద గీతం ఎన్ఎస్ఎస్ శిబిరం

స్థానిక కురుపాం మార్కెట్ సమీపం లోని ఎమ్విడిఎమ్ ఉన్నత పాఠశాల ఆవరణలో గీతం జాతీయ సేవా పథకం యూనిట్-13 వలంటీర్ల ఆధ్వర్యంలో బుధవారం తేది: 7-03-2018 న ప్రత్యేక శిబిరాన్ని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ ప్రారంభించారు.వివిధ ప్రభుత్వ పథకాల పట్ల సమాజంలో చైతన్యం తేవడానికి యువతరం కృషి చేయాలని ముఖ్యంగా ఎన్ఎస్ఎస్ ద్వారా సమాజానికి చేరువ కావాలని ఆయన పేర్కొన్నారు. దాదాపు 70 మంది ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాఠశాల పరిసరాలలో స్వచ్ఛభారత్‌ను నిర్వహించడంతో పాటు పాఠశాలకు అవసరమైన కుర్చీలు, బల్లలు, ఉచితంగా అందజేశారు. పాఠశాలతో పాటు పరిసర ప్రాంతాలలోని ప్రజలు,విద్యార్థులు వ్యాధులతో ముఖ్యంగా దంత సమస్యలతో బాధపడటాన్ని గుర్తించి వారికి గీతం దంత వైద్య కళాశాల సహకారంతో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.గీతం ఎన్ఎస్ఎస్ వాలీంటీర్స్ విద్యార్థులకు కంప్యూటర్ టెక్నాలజీ మరియు విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించారు.

కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం అదిపతి ప్రొఫెసర్ కె.తమ్మిరెడ్డి, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ జి.వీరేశ్వరస్వామి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎస్.కె.రఘ, స్కూల్ ప్రధానోపాద్యాయరాలు ఎస్.వి.శషికూమారి తదితరులు పాల్గొన్నారు.

**తేది: 7-3-2018,**
**విశాఖపట్నం.**

ఎన్.వి.నరసింహం
పత్రికా సంబంధాల అధికారి